# మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- బోనాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన ప్రజలు



నందిగామ :జంగోనిగూడలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

నందిగామ, నవంబర్ 21: పల్లె పల్లెను అభివృద్ధి చేసి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన సీఎం కేసీఆర్ ప్రభుత్వాని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మండలం లోని జంగోనిగూడ, పృథ్వీకాలనీ, అంతిరెడ్డిగూడ, నర్సప్ప గూడ, వెంకమ్మగూడ, చేగూరు, బండోనిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహార తులు, బోనాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంంలో జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు జిల్లెల వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు గోవింద్, అశోక్, సంతోష, రజనీత, కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పద్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, ఎంపీటీసీలు జగన్‌మోహన్‌రెడ్డి, కళమ్మ పాల్గొన్నారు.

### మామయ్య గెలుపు కోసం ప్రచారం

షాద్‌నగర్‌టౌన్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపు కోసం ఆయన కోడలు బిందు మున్సిపాలిటీలోని 6వార్డులో కౌన్సిలర్లు మహేశ్వరి, లత, క్రిష్ణవేణితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి పక్ష పార్టీల మాయమాటలు నమ్మొద్దని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం అంధకారమవుతుందన్నారు. అభివృద్ధి చేసే వారికి అవకాశం ఇవ్వాలని, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కేశంపేట : కేశంపేట మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి అంజయ్య యాదవ్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రచారంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌టౌన్: కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కోడలు బిందు, కౌన్సిలర్లు



నర్సప్పగూడలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజలు



కేశంపేట : భైర్‌ఖాన్‌పల్లిలో అంజయ్యయాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

కేశంపేట, నవంబర్ 21 : కేశంపేట మండలంలోని 43 పోలింగ్ కేంద్రాలను మంగళవారం షాద్‌నగర్ ఎన్నికల ఇన్‌చార్జి ఏసీపీ చంద్రకుమార్ ఎస్ఐ వరప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి, భద్రత పరమైన ఏర్పాట్లపై ఎస్ఐతో మాట్లాడారు. అనంతరం తొమ్మిదిరేకులలో ప్రజలకు ఓటు వినియోగం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న షాద్‌నగర్ ఎన్నికల ఇన్‌చార్జి ఏసీపీ చంద్రకుమార్, ఎస్ఐ వరప్రసాద్

## FORMAT C-1

Declaration about criminal cases. (As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in W.P.C. libid ) No. 536 of 2011 (Public interest Foundation & ORS VS Union of India & ANR.)

**Name and address of candidate : Anjaiah Yelganamoni** S/o of AGAIAH H.No.2-76 (4-104 New) EKLASKHANPET Village Keshampet Mandal, Rangareddy Dt. (Erstwhile Mahabubnagar District) Pin : 509 408.

**Name of political party** : Bharat Rastra Samithi (BRS)
**Name of election** : Legislative Assembly-2023
**Name of the State** : Telangana
**Name of the constituency** : 84 - Shad Nagar

I, **ANJAIAH YELGANAMONI** a candidate for the above mentioned election declare for public information the following details about my criminal Antecedents.

Table

| (a) | **Case No.** | **C.C.No.764/2013** | **-Nil-** | **-Nil-** |
|---|---|---|---|---|
| (b) | Name of the Court | Railway Court Secunderabad | -Nil- | -Nil- |
| (c) | Sections of Acts / Codes involved (give no. of the Section e.g. Section of IPC, etc). | 146, 147, 174 (A) of Indian Railways Act. | -Nil- | -Nil- |
| (d) | Brief description of offence for which convicted | Allegation of will full obstruction of Rail (Rail Rokho in Telangana Movement agitation) | -Nil- | -Nil- |
| (e) | Dates of orders of conviction | 11-07-2023 | -Nil- | -Nil- |
| (f) | Punishment imposed | Fine of Rs.1,500/- | -Nil- | -Nil- |
| (g) | Whether any appeal has been filed against conviction order (Mention YES or NO) | No | -Nil- | -Nil- |
| (h) | If answer to (g) above is YES, give details and present status of appeal | NOT APPLICABLE | -Nil- | -Nil- |

(6A) I have given full and up-to-date information to my political party about all pending criminal cases against me and about all cases of conviction as given in paragraphs (5) and (6). [candidates to whom this item is not applicable should clearly writ NOT APPLICABLE IN VIEW OF ENTRIES IN 5(i) and 6(i), above]

Sd/- **ANJAIAH YELGANAMONI,** 84 - Shadnagar candidate